
పితృ దేవతా స్తోత్రమ్





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



అంత్యేష్ఠి (అంత్యక్రియలు)

సనాతన ధర్మ ప్రకారం మనిషి యొక్క ఆఖరి యజ్ఞం అంత్యేష్ఠి సంస్కారం. "ఇష్ఠి" అనగా యజ్ఞం. మనిషి చనిపోయిన తర్వాత చేసే అంత్యక్రియలను కూడా ఒక యజ్ఞంలా పరిగణిస్తుంది హిందూ ధర్మం. ఈ ప్రక్రియ బహు విధాలు. సాధారణంగా చనిపోయిన మనిషి భౌతిక కాయాన్ని కాల్చి (అగ్ని సంస్కారం చేసి), ఆ అస్తికలు, చితా భస్మాన్ని పవిత్ర నదులలో కలపడం అనేది ఒక పద్ధతి. లేదా ఖననం చేయడం మరో పద్ధతి.

షోడశ కళాప్రపూర్ణుడు చంద్రుడు. షోడశ సంస్కార సంస్కృతుడు భారతీయుడు. పూజావిధానంలో ఏవిధంగా షోడషోపచారాలు ఉంటాయో అలాగే భారతీయులందరికి షోడష సంస్కారాలు ఉంటాయి. శిశువు కడుపులో పడక ముందు నుండి ఇవి ప్రారంభం అవుతాయి. మొదటిది గర్భాదానం. చివరిది అంత్యేష్ఠి. ఇవి వరుసగా.. 01. గర్భాదానం (బీజ గర్భ దోషములు పోవుటకు), 02. పుంసవనం (గర్భము నందున్న శిశువు పురుషునిగా మారుటకు) , 03. జాతకర్మ (తల్లికడుపులోనున్న శిశువు తల్లి తిను ఆహారమును తానుకూడా స్వీకరించును కనుక, దాని దోషమును పోగొట్టు కొనుటకు) , 04. నిష్క్రమణము (మంత్రపూర్వకముగా సూర్యభగవానుని దర్శించి ఆయుస్సు, సౌభాగ్యము పొందుటకు), 05. ఉపవేశనము, 06. నామకరణం (ఆయుర్దాయము, తేజస్సు మొదలగునవి లభించుటకు), 07.అన్నప్రాశనం (మాతృ గర్భములోనున్న మలాదులను తినుటవలన వచ్చు దోషము పోవుటకు), 08. కర్ణవేధ, 09. చూడాకరణం, 10. అక్షరాభ్యాసం, 11. ఉపనయనం (వేదమును చదువు అర్హత పొందుటకు, బ్రహ్మ జ్ఞానమును పొందు అర్హత సిద్ధించుటకు), 12. గోదాన వ్రతం, 13. ఉపాకర్మ, 14. సమావర్తనము, 15. వివాహము (భార్యతో సమస్త వైదిక క్రియలు చేయుట ద్వారా స్వర్గప్రాప్తి, మంచి సంతానము వలన ఇహ పర లోక సౌఖ్యము పొందుటకు), 16. అంత్యేష్ఠి (ఉత్తర కర్మల ద్వారా జీవునకు ఉత్తమ లోకములు ప్రాప్తించుటకు). (ఈ పేర్లు, వివరణ, వరుస క్రమం వేరు వేరు గ్రంధాలలో వేరు వేరుగా ఉంది. ఇవి 16 అని చెప్పిన ఇంకా సంస్కారాలు చాలా ఉన్నాయి కాబట్టి వరుస క్రమం తీసుకోవడం, వాటికి ప్రాధాన్యత కల్పించడం వేరు వేరుగా ఉంది)

...11.

పితృ దేవతా స్తోత్రమ్

(శ్రీ మార్కండేయ పురాణాంతర్గతమ్)

"రుచి" అనబడే ఒక ప్రజాపతి పితృ దేవతలపై రచించిన స్తోత్రమే ఈ "పితృదేవతా స్తోత్రమ్". ఈ స్తోత్రాన్ని భక్తిలో పఠించిన వారికి సత్ సంతానం కలుగుతుంది. వివాహం కాని వారికి వివాహం అవుతుంది.

శ్రాద్ధకాలంలో భోక్తలకు ఎదురుగా దీనిని పఠిస్తే ఆ శ్రాద్ధం అక్షయ ఫలితం ఇస్తుంది. వంశం వృద్ధి చెందుతుంది. ఈ స్తోత్రాన్ని పర్వకాలంలో పఠిస్తే సంపదలు పెరుగుతాయి. అపవిత్ర ధనం పవిత్రం పవిత్రం అవుతుంది.

పుష్కరాలలో మరియు క్షేత్రాలలో పఠిస్తే అఖండ పుణ్యం, నరక విముక్తి లభిస్తాయి. ఈ స్తోత్రం అందరూ పఠించవచ్చు.

01. నమస్యేహం పితౄన్ శ్రాద్ధే యే వసన్త్యధిదేవతాః।
దేవైరపిహి తర్ప్యంతే యేచ శ్రాద్ధే స్వధోత్తరైః॥

02. నమస్యేహం పితౄన్ స్వర్గే యే తర్ప్యన్తే మహర్షిభిః।
శ్రాద్ధైః మనోమయైః భక్త్యా భుక్తి ముక్తిమభీప్సుభిః॥

03. నమస్యేహం పితౄన్ స్వర్గే సిద్ధాః సన్తర్పయంతి యాన్।
శ్రాద్ధేషు దివ్యైః సకలైః ఉపహారైఃఅనుత్తమైః॥

04. నమస్యేహం పితౄన్ భక్త్యా యేర్చ్యన్తే గుహ్యకైరపి।
తన్మయత్వేన వాచద్భిః బుద్ధిమాత్యన్తికీం పరామ్॥

05 నమస్యేహం పితౄన్ మర్త్యైః అర్చ్యంతే భువి యే సదా।
శ్రాద్ధేషు శ్రద్ధయాభీష్ట లోకప్రాప్తి ప్రదాయినః॥

06. నమస్యేహం పితౄన్ విప్రైః అర్చ్యన్తే భువి యే సదా।
వాంఛితాభీష్ట లాభాయ ప్రజాపత్యా ప్రదాయినః॥

07. నమస్యేహం పితౄన్ యేవై తర్ప్యంతే అరణ్యవాసిభిః।
వ న్యైః శ్రాద్ధైః యతాహారైః తపో నిర్ధూత కిల్బిషైః॥

08. నమస్యేహం పితౄన్ విప్రైః నైష్ఠిక వ్రతచారిభిః।
యే సంయతాత్మభిః నిత్యం సంతర్ప్యంతే సమాధిభిః॥

09. నమస్యేహం పితౄన్ శ్రాద్ధ్యై రాజన్యా స్తర్పయంతియాన్।
కవ్యై రశేషైః విధివ ల్లోకత్రయఫలప్రదాన్॥

10. నమస్యేహం పితౄన్ వైశ్యైః అర్చ్యంతే భువి యే సదా।
స్వకర్మాభిరతైర్నిత్యం పుష్పతైః ధూపాన్నవారిభిః॥

11. నమస్యేహం పితౄన్ శ్రాద్ధైః యే శూద్రైరపి భక్తితః।
సంతర్ప్యంతే జగత్యత్ర నామ్నా ఖ్యాతాః సుకాలినః॥

12. నమస్యేహం పితౄన్ శ్రాద్ధైః పాతాలే యా మహాసురైః।
సంతర్ప్యన్తే స్వధా హారాః త్యక్త దమ్భమదైః సదా॥

13. నమస్యేహం వితౄన్ శ్రాద్ధైః అర్చ్యన్తే యే రసాతలే।
భోగైరశేషైః విధివన్నాగైః కామానభీప్సుభిః॥

14. నమస్యేహం పితౄన్ శ్రాద్ధ్యై సర్వైః సన్తర్పితాన్సదా।
తత్రైవ విధివన్మన్త్ర భోగ సమ్పత్సమన్వితైః॥

15. పితౄన్నమస్యే నివసంతి
సాక్షాద్ యే దేవలోకే చ తథాన్తరిక్షే।
మహీతలే యే చ సురాది పూజ్యాః
తే మే ప్రతీచ్ఛన్తు మయోపనీతమ్॥

16. పితౄన్నమస్యే పరమాత్మభూతా
యే వై విమానే నివసంతి మూర్తాః।
యజన్తి యాన్, అస్తమలైః మనోభిః
యోగీశ్వరాః క్లేశవిముక్తిహేతూన్॥

17. పితౄన్నమస్యే దివి యే చ మూర్తాః
స్వధాభుజః కామ్యఫలాభిసన్ధౌ।
ప్రదాన శక్తాః సకలేప్సితానాం
విముక్తిదా యేనభి సంహితేషు॥

18. తృప్యన్తు తేస్మిన్పితరః సమస్తా
ఇచ్ఛావతాం యే ప్రదిశంతి కామాన్।
సురత్వ మింద్రత్వమతోధికం వా
సుతాన్ పశూన్ స్వాని బలం గృహాణి॥

19. సోమస్య యే రశ్మిషు యేర్కబింబే
శుక్లే విమానే చ సదా వసంతి।

తృప్యన్తు తేస్మిన్ పితరోన్నతో యైః
గంధాదినా పుష్టిమితో వ్రజంతు॥

20. యేషాం హుతేగ్నౌ హవిషా చ తృప్తిః
యే భుజంతే విప్రశరీరసంస్థాః।
యే పిండదానేన ముదం ప్రయాంతి,
తృప్యంతుతేస్మిన్ పితరోన్నతోయైః॥

21. యే ఖడ్గమాంసేన సురైరభీష్టైః
కృష్ణైః తిలైర్దివ్య మనోహరైశ్చ।
కాలేన శాకేన మహర్షివర్యైః
సంప్రీణితాస్తే ముదమత్ర యాన్తు॥

22. కవ్యాన్యశేషాణి చ యాన్య భీష్టాన్
అతీవ తేషామమరార్చితానామ్।
తేషాం తు సాన్నిధ్య మిహాస్తు పుష్ప
గంధాన్నభోజ్యేషు మయా కృతేషు॥

23. దినే దినే యే ప్రతిగృహ్ణతేర్చాం
మాసాంత పూజ్యాం భువియేష్టకాసు।
యేవత్సరాంతేభ్యుదయే చ పూజ్యాః
ప్రయాంతు తే మే పితరోత్ర తృప్తిమ్॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

24. పూజ్యా ద్విజానాం కుముదేందుభాసో,
యే క్షత్రియాణాం చ నవార్కవర్ణాః।
తథావిశాం యే కనకావదాతా
నీలీనిభాః శూద్రజనస్య యే చ॥

25. తేస్మిన్సమస్తా మమ పుష్పగంధ
ధూపాన్నతోయాది నివేదనేన।
తథాగ్నిహోమేన చ యాంతు తృప్తిం
సదా పితృభ్యః ప్రణతోస్మి తేభ్యః॥

26. యే దేవపూర్వాణ్యతితృప్తి హేతోః
అశ్నంతి కవ్యాని శుభాహుతాని।
తృప్తాశ్చ యే భూతిసృజో భవంతి
తృప్యన్తు తేస్మిన్ ప్రణతోస్మి తేభ్యః॥

27. రక్షాంసి భూతాన్యసురాంస్తథోగ్రాన్
నిర్నాశయన్తస్త్వ శివం ప్రజానామ్।
ఆద్యాః సురాణామమరేశ పూజ్యా
తృప్యంతు తేస్మిన్ ప్రణదోస్మి తేభ్యః॥

28. అగ్నిష్వాత్తా బర్హిషద ఆజ్యపాః సోమపాస్తథా।
వ్రజంతు తృప్తిం శ్రాద్ధేస్మిన్ పితరస్తర్పితా మయా॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

29. అగ్నిష్వాత్తాః పితృగణాం ప్రాచీం రక్షంతు మే దిశమ్।
తథా బర్హిషదః పాంతు యామ్యాం యేపితరః స్మృతాః।

30. ప్రతీచీ మాజ్యపాః తద్వదుదీచీమపి సోమపాః।
రక్షోభూతపిశాచేభ్యః తథైవాసురదోషతః॥

31. సర్వతశ్చాధిపస్తేషాం యమో రక్షం కరోతుమే।
విశ్వో విశ్వభూగారాధ్యో ధర్మో ధన్యః శుభాననః॥

32. భూతిదో భూతికృద్భూతిః పితౄణాం యే గణా నవ।
కళ్యాణః కల్యతాకర్తా కల్యః కల్యతరాశయః॥

33. కల్యతాహేతురనఘః షడిమే తే గణాః స్మృతాః।
వరో వరేణ్యో వరేణ్యో వరదః పుష్టిదస్తుష్టిదస్తథా॥

34. విశ్వపాతా తథా ధాతా సప్తైవైతే తథాగణాః।
మహాన్మహాత్మా మహితో మహిమావాన్మహాబలః॥

35. గణాః పంచ తథైవైతే పితృణాం పాపనాశనాః
సుఖదోధనదశ్చాన్యో ధర్మదోన్యశ్చ భూతిదః॥

36. పితౄణాం కథ్యతే చైతత్తథాగణచతుష్టయమ్।
ఏక త్రింశత్ పితృగణా యైర్వ్యాప్త మఖిలం జగత్॥
తేమేను తృప్తాస్తుష్యంతు యచ్ఛంతు చ సదాహితమ్॥

॥ ఇతి పితృ దేవతా స్తోత్రమ్ సంపూర్ణమ్ ॥

- - - = = = - - -

బృహద్ధర్మపురాణంలో "బ్రహ్మదేవుడు" చేసిన పితృస్తుతి

(ఈ స్తోత్రాన్ని శ్రాద్ధ దినములందే కాక ప్రతిరోజూ ఎవరు చదువుతారో వారికి ఈతి బాధలు ఉండవు. ఎవరైనా వారి పితరుల విషయంలో తప్పుచేసి ఉంటే పశ్చాత్తాపంతో ఈ స్తోత్రం చదివితే ప్రాయశ్చిత్తం కలుగుతుంది. దీనిని ఎవరైతే వారి పుట్టిన రోజునాడు తండ్రికి నమస్కరించి వారి వద్ద చదువుతారో వారికి పితరుల అనుగ్రహం లభిస్తుంది.)

బ్రహ్మ ఉవాచ:

01. నమో పిత్రే జన్మదాత్రే సర్వ దేవమయాయ చ।
సుఖదాయ ప్రసంనాయ సుప్రీతాయ మహాత్మనే॥

ఎవరివలన ఈ జన్మ వచ్చినదో, ఎవరు సకల దేవతా స్వరూపులో, ఎవరి ఆశీస్సుల వల్ల సుఖములు కలుగునో అట్టి మహాత్ములైన పితరులకు నమస్కారములు.

02. సర్వ యజ్ఞ స్వరూపాయ స్వర్గాయ పరమేష్ఠినే।
సర్వ తీర్ధావలోకాయ కరుణాసాగరాయ చ॥

సకల యజ్ఞ స్వరూపులై స్వర్గంలో ఉండే దేవతలతో సమానమైన వారు సకల పుణ్యతీర్థములకు ఆలవాలమైన కరుణాసముద్రులైన పితరులకు నమస్కారములు.

03. నమో సదా ఆశుతోషాయ శివరూపాయ తే నమః।
సదాపరాధక్షమినే సుఖాయ సుఖదాయ చ॥

సులభంగా సంతోషించి వేంటనే అనుగ్రహించే వారైన శివరూపులకు నమస్కారము. ఆచరించే తప్పులను ఎల్లవేళలా క్షమిస్తూ సంతోషమూర్తులై సుఖములను కలుగజేసే పితరులకు నమస్కారములు.

04. దుర్లభం మానుషమిదం యేనలబ్ధం మాయా వపుః।
సంభావనీయం ధర్మార్థే తస్మై పిత్రే నమో నమః॥

ధర్మాలు ఆచరించడానికి అవకాశమున్న దుర్లభమైన ఈ మానవ శరీరం ఎవరివలన లభించిందో ఆ పితృ దేవతలకు నమస్కారములు.

05. తీర్థ స్నాన తపో హోమ జపాదీన్ యస్య దర్శనం।
మహా గురోశ్చ గురవే తస్మై పిత్రే నమో నమః॥

ఎవరిని చూసినంతనే అనేక తీర్థ స్నానములు, తపస్సులు, హోమాలు, జపములు చేసిన ఫలితం కలుగునో మహాగురువులకు కూడా గురువులైన పితృదేవతలకు నమస్కారములు.

06. యస్య ప్రణామస్తవనాత్ కోటిశః పితృతర్పణం।
అశ్వమేధ శతైః తుల్యం తస్మై పిత్రే నమో నమః॥

ఎవరికి నమస్కరించినా, తర్పణాదులు చేసినా అవి వందలకొలది అశ్వమేధ యాగములతో సమానమో అటువంటి పితరులకు నమస్కారము.

ఫలశ్రుతి:

ఇదం స్తోత్రం పిత్రుః పుణ్యం యః పఠేత్ ప్రయతో నరః।
ప్రత్యహం ప్రాతరుత్థాయ పితృశ్రాద్ధదినోపి చ
స్వజన్మదివసే సాక్షాత్ పితురగ్రే స్థితోపివా
న తస్య దుర్లభం కించిత్ సర్వజ్ఞత్వాది వాంఛితమ్
నానాపకర్మకృత్వాపి యఃస్తౌతి పితరం సుతః
సధ్రువం ప్రవిధాయైవ ప్రాయశ్చిత్తం సుఖీ భవేత్
పితృప్రీతికరైర్నిత్యం సర్వ కర్మాణ్యధార్హతి॥

– – –



శ్రాద్ధపక్షంలో పితరుల శాంతికోసం బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. దీనివల్ల పితృదేవతలు తృప్తి చెందుతారు.

– బ్రాహ్మణునికి పెట్టే భోజనంతో పితృదేవతలు ఎలా తృప్తి చెందుతారు – లేదా పితృదేవతలు మానవయోనిలోనే ఉండాలనే నియమం లేదు కదా! విభిన్న ప్రాణి సంతతికి, విభిన్న ఆహారం ఉంటుంది. ఆయా ప్రాణుల్లో జన్మించిన పితృదేవతలు అన్నం స్వీకరిస్తారా? ఇవన్నీ సందేహాలే.

– మృతుని వంశీయులు భక్తి శ్రద్ధలతో బ్రాహ్మణులకు భోజనం సమర్పిస్తే పితరులు ఏ లోకంలో ఏ రూపంలో ఉన్నా – శ్రాద్ధకర్త ఆహ్వానించి సత్కరించే బ్రాహ్మణుల్లో సూక్ష్మరూపంలో ప్రవేశించి, ఆహారంలోని సూక్ష్మ కణాలను గ్రహిస్తారు. దీనికి కారణం పితృదేవతలది సూక్ష్మరూపం కావడం. –

పితరులు దేవయోనిలోకి వెళ్లి ఉంటే, ఆ భోజనం అమృతరూపంలో అందుతుంది. మనుష్య యోనిలోని పితరులకు అన్నంగా, పశుయోనిలోని పితరులకు గ్రాసంగా, నాగయోనిలోని పితరులకు వాయు రూపంలో, యక్షయోనిలోని పితరులకు జలంగా అందుతుందని వాయు పురాణం స్పష్టంగా చెప్పింది. జీవుడు వందలాది యోనుల్లో నుండి వెళ్లి ఉండవచ్చు. కాని, వారు శ్రాద్ధకర్మకు ఆహ్వానితులైన బ్రాహ్మణుల్లో గుప్తరూపంలో ఉంటారు. ప్రాణవాయువులా, ఆ బ్రాహ్మణులు నడిస్తే వారు నడుస్తారు. కూర్చుంటే కూర్చుంటారు. వారు శ్రాద్ధకాలంలో బ్రాహ్మణులతోటే ఆహారం స్వీకరిస్తారు. మృతి చెందాక పితృదేవతలు సూక్ష్మశరీరం ధరిస్తారు. అందుచేత ఎవరికీ కనపడరు. అంతేగాక ఒక స్థలంనుంచి మరొకచోటికి, ఒక లోకం నుండి వేరొక లోకానికి వెళ్లడానికి పితృ దేవతలకు ఆటంకం ఉండదు.

తల్లిదండ్రులు మృతియందు ఒక సంవత్సర కాలం సూతకము (ఏటి సూతకం). తానే కర్త అయిన సవతితల్లి మృతికి 6 నెలలు సూతకం. స్వభార్య మృతికి 3 నెలలు సూతకం. తల్లిలేక పోయినా తండ్రి ఉంటే పిండప్రదానం చేయరాదు.

భర్త మరణించిన స్త్రీకి వర్తించే నియమములు అన్నియూ భార్య మరణించిన భర్తకు కూడా వర్తిస్తాయి. వైదిక సంబంధ కార్యములలో పాల్గొనకూడదు. శ్రాద్ధము

రోజున కాషాయ వస్త్రములు, ధావళి, కంచుపాత్ర, కుంకుమ ధరించుట పనికి రాదు. తిథి పెట్టేరోజున ఏరకమైన వస్తువులూ కొనకూడదు. ముందురోజే అన్ని ఏర్పాట్లు చేసుకొనవలెను.

ఇంట్లో కోడలు కడుపుతో ఉంటే మామగార్లు శవాన్ని మోయకూడదు. కన్యాదాత వివాహం చేసిన 6 నెలల లోపున శవ వాహకులుగా వెళ్ళరాదు. శవం ఉండగా వెళ్ళినా, శ్మశానానికి వెళ్ళినా మగవారు యజ్ఞోపవీతం మార్చుకొనవలెను. శ్మశానంలో ధర్మోదకాలు ఇస్తే యజ్ఞోపవీతం మార్చుకోవాలి. నదీతీరంలో ధర్మోదకాలు ఇస్తే మార్చాల్సిన అవసరం లేదు.

పిండప్రదానం సన్యాసులకు, చిన్నపిల్లలకు ఉండదు. పిండములు ఆవుకు పెట్టేట్లయితే పరమాన్నం వేయకూడదు. చెరువులో కలిపేట్లయితే గారెలు వేయకూడదు. అగ్నిహోత్రములో వేసేట్లయితే అరిసె వేయకూడదు.

గ్రహణం నాడు ఆబ్దీకము పెట్టవలసి వస్తే గ్రహణానికి ముందుగాని, తరువాత గాని పంచాంగములో సూచించిన ప్రకారం పెట్టవలెను. ఈ సందర్భములో రాత్రి అయినా సరే ఆరోజునే ఆబ్దీకము పెట్టవలెను. ఇంకే సందర్భాలలోను అపరాహ్ణ వేళ తప్పించి ఆబ్దీకము రాత్రి పెట్టకూడదు.

తల్లిదండ్రులు పోయిన మొదటి సంవత్సరములో గయాశ్రాద్ధం, మహాలయం వంటివి పెట్టకూడదు. సంవత్సరీకములు అయిన తరువాత యధావిధిగా చేసుకొన వచ్చును. కుమారులు లేకపోయినచో తల్లిదండ్రుల కర్మకాండలు దౌహిత్రుడుగాని, అల్లుళ్ళుగాని చేయవచ్చును. అల్లుళ్ళకు తల్లిదండ్రులు ఉన్నచో కర్మచేయరాదు. తల్లిదండ్రుల ఆబ్దీకం ఒకే తిథి అయితే ముందుగా తండ్రి ఆబ్దీకం పెట్టి, తరువాత తల్లి ఆబ్దీకం పెట్టాలి. వంట మాత్రం ఒకటే చేయవచ్చు.

తల్లిదండ్రులు జీవించి ఉండగా పిల్లలు శ్మశానానికి వెళ్ళరాదు. శ్రాద్ధంనాడు క్షవరం, తైలాభ్యంగన స్నానము చేయరాదు. ఆరోజున ఉదయం వీధిగుమ్మం, ఇల్లు కడుగవలెను. కాని ముగ్గువేయరాదు. ఆరోజున వేడినీటితో స్నానము చేయరాదు. ఏకారణంగానైనా ఆబ్దీకం ఆగిపోతే శుద్ధి అయిన రోజుననే ఆబ్దీకము పెట్టాలి. కాశీగంగ అభిషేకానికి పనికిరాదు. అస్తికల నిమజ్జనం కూడా కాశీలో చేయరాదు.

ఆబ్దీకములు / పిండప్రదానములు గావించేటపుడు మెడలో రుద్రాక్షలు, బంగారు ఆభరణాలు, ఉంగరములు ఆదించరాదు. పై కండువాను నడుమునకు కట్టుకొనవలె. కర్త పూర్వ దీక్ష / త్రిరాత్రి దీక్ష పాటించాలి. ముందురోజు, ఆబ్దీకమునాడు, మరుసటి రోజుకూడా ఏకభుక్తం, భూశయనం, బ్రహ్మచర్య దీక్షలను పాటించవలెను. వడ్డన చేసేటప్పుడు విస్తరిలో ముందుగా నేతిని అభికారము చేసేటపుడు గరిటె విస్తరాకుకి తగిలించ వలెను.

శ్రాద్ధ దినమున ఉపయోగించవలసిన కూరలు: తోటకూర, పనసపొట్టు, కంద, చేమ, అరటి, దొండకాయ, బెండకాయ, కాకరకాయ, ఆకాకరకాయ, చిక్కుడుకాయ మొదలైనవి. నువ్వుపప్పు, అల్లం, మామిడి బలుసుకూర, దోసకాయ, నిమ్మకాయ (దబ్బకాయ పనికిరాదు). ఎండిన వేపపూత, వాడవలెను. ఉసిరకపప్పు, పండుమిరప పండ్లు పచ్చళ్ళుగా వాడవలెను. పులుసులు పెట్టకూడదు. చారు పెట్టవచ్చును. శనగపప్పు, ఇంగువ, కొత్తిమీర, కరివేపాకు, వంటలలో వాడరాదు. ఆబ్దీకములలో 4 కూరలు, 4 పచ్చళ్ళు, పెసరపప్పు, 4 పిండివంటలు (గారె, పరమాన్నం, అరిసె, నువ్వుండలు) ఉండవలెను. ఆబ్దీకమునాడు దాన ధర్మాలు చేయరాదు.

ఇంటిలో శుభకార్యము జరిగితే 6 నెలల లోపు ఆబ్దీకాలు వస్తే తప్పనిసరిగా పెట్టాలి. కాని తిల తర్పణం చేయరాదు. ఆబ్దీకము నాటి రాత్రి కోడళ్ళు తప్పనిసరిగా భోజనం చేయవలెను. కర్తల భార్యలు వంట చేయటం మరియు వడ్డనకూడా చేయటం శ్రేష్ఠం. బ్రహ్మచారి ఆబ్దీకము పెట్టునపుడు అగ్నిహోత్రం ఉండదు. వ్యక్తి చనిపోయిన సంవత్సరము లోగా అధికమాసం వస్తే, అధికమాసంలో సంకల్పవిధానముగాను, నిజమాసములో పార్వణ విధానముగాను ఆబ్దీకము / మాసికం పెట్టాలి.

మహాలయ పక్షం 15 రోజులు కొత్త దుస్తులు ధరించడం, కొత్త వస్తువులు కొనుగోలు నిషిద్ధం. సంవత్సరములో ఏమాసములోనైనా, ఏ తిథిలో చనిపోయినా, పితృపక్షపు రోజులలో ఆ తిథినాడు మహాలయం పెట్టడం అనేది చాలి విశేషం. ఏమనగా ఈ 15 రోజులు పితృదేవతలు బలుసు మొక్కలని ఆశ్రయించుకొని ఉంటారని, వారికొరకై వారి వంశస్థులచే విడువబడే తర్పణములకై ఎదురుచూస్తుంటారని మన నమ్మకం.

– – – = = = – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్





Kiron Type Institute